పేదలకు ఆర్థిక భరోసా



శృంగవరపుకోట: కొత్తూరులో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నాయని ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఇతర ప్రజాప్రతినిధులు నాయకులు అన్నారు. ఎస్.కోట, గజపతినగరం, చీపురుపల్లి నియోజకవర్గాల్లో 'ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమం ఉత్సాహంగా సాగుతోంది. శృంగవరపుకోట మండలంలోని కొత్తూరు, వేపాడ మండలంలోని బానాది గ్రామం, దత్తిరాజేరు మండలంలోని చినకాద, గరివిడి మండలంలోని చుక్కవలస, గంట్యాడ మండలంలోని డి.కె.పర్తి, బొండపల్లి మండలంలోని ముద్దూరు, చీపురుపల్లి మండలంలోని గొల్లల పాలెం, ఇటకర్లపల్లి, జామి మండలంలోని కుమరాం, గజపతినగరం మండలంలోని పాతబగ్గాం గ్రామంలో 'ఆంధ్రా కు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమం బుధవారం నిర్వహించారు. సచివాలయాల వద్ద సంక్షేమ పథకాల బోర్డులను ఆవిష్కరించారు. అలాగే



వేపాడ: బానాదిలో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, నాయకులు

ఆయా గ్రామాల్లో స్థానిక, మండల నాయకులు వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ పారదర్శక, సంక్షేమ, అభివృద్ధి పాలన అందిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు.

– వేపాడ/శృంగవరపుకోట/ చీపురుపల్లి/దత్తిరాజేరు/చీపురుపల్లిరూరల్(గరివిడి)/గంట్యాడ/ బొండపల్లి/ మెంటాడ(గజపతినగరం రూరల్)/ జామి



దత్తిరాజేరు: చినకాదలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



బొండపల్లి: ముద్దూరులో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ చలంనాయుడు, జెడ్పీటీసీ సూర్యప్రకాశరావు



గంట్యాడ: డి.కె.పర్తిలో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



చీపురుపల్లి: గొల్లలపాలెంలో పార్టీ జెండాను ఎగురవేస్తున్న వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అనంతం



జామి: కుమరాంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేస్తున్న ఆ పార్టీ మండల కన్వీనర్ రవికుమార్, ఎంపీపీ అరుణ, జెడ్పీటీసీ సరయు



మెంటాడ(గజపతినగరం రూరల్): పాతబగ్గాంలో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ జ్ఞానదీపిక, తదితరులు



చీపురుపల్లి: ఇటకర్లపల్లిలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



చీపురుపల్లిరూరల్(గరివిడి): చుక్కవలసలో మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ శ్రీరాములునాయుడు

క్లుప్తంగా

వైభవంగా శివపార్వతుల కల్యాణం



కల్యాణోత్సవంలో పాల్గొన్న పలువురు దంపతులు

వేపాడ: కార్తీకమాసాన్ని పురస్కరించుకుని వల్లంపూడి శివాలయంలో షిర్డీ సాయిబాబా మహిళాసంఘం సభ్యుల ఆధ్వర్యంలో పార్వతీ, పరమే శ్వరుల కల్యాణం బుధవారం వైభవంగా నిర్వహించారు. అర్చకులు లట్టాల పవన్‌శర్మ, కృష్ణమూర్తి మహిళలతో ముందుగా ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం పలువురు దంపతులతో శివపార్వతుల కల్యాణం జరిపించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నదానం చేశారు.

డిసెంబర్ 7 నుంచి ఏబీవీపీ మహాసభలు



వాల్ పోస్టర్లను విడుదల చేస్తున్న వంశీకృష్ణ

చీపురుపల్లి: అఖిల భారతీయ విద్యార్థి ఫెడరేషన్(ఏబీవీపీ) 69వ జాతీయ మహాసభలను డిసెంబర్7 నుంచి 10వ తేదీ వరకు ఢిల్లీలో నిర్వహించనున్నట్లు ఏబీవీపీ జిల్లా సంఘం ప్రతినిధులు తెలిపారు. సంబంధిత వాల్ పోస్టర్లను ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ తనయుడు వంశీకృష్ణ స్థానిక ఎంపీ కార్యాలయంలో బుధవారం ఆవిష్కరించారు. అనంతరం వంశీకృష్ణ పుట్టిన రోజు సందర్భంగా ఏబీవీపీ సంఘ నాయకులు, విద్యార్థులు ఆయనతో కేక్ కట్ చేయించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు కొసిరెడ్డి రమణ, ముల్లు పైడిరాజు, పలు కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి విరాళం



హెచ్‌ఎంకు నగదు అందజేస్తున్న పూర్వ విద్యార్థి రాము తల్లిదండ్రులు

కొత్తవలస: మండలంలోని కంటకాపల్లి ఉన్నత పాఠశాల అభివృద్ధికి ఆ పాఠశాల పూర్వ విద్యార్థి బోదల రాము రూ.10వేల విరాళం ప్రకటించారు. ప్రస్తుతం ఆయన మధురైలో ఎంటెక్‌లో పీహెచ్‌డీ చేస్తున్నారు. విరాళం మొత్తాన్ని ఆయన తల్లిదండ్రులు అప్పలనాయుడు,కృష్ణమ్మ పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్‌ఎం ఇమంది సత్యనారాయణకు బుధవారం అందజేశారు. ఉపాధ్యాయులు వి.అప్పలరాజు, సీహెచ్.అమరావతి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కార్యాలయంలో తనిఖీలు



రికార్డులు పరిశీలిస్తున్న డ్వామా పీడీ పరమేశ్వరి

జామి: స్థానిక ఉపాధి హామీ కార్యాలయంలో డ్వామా పీడీ జి.ఉమాపరమేశ్వరి బుధవారం తనిఖీలు నిర్వహించారు. ఉపాధి పనులకు సంబంధించిన ఏడు రకాల రికార్డులను పరిశీలించారు. జాబ్‌కార్డుల అప్‌డేషన్, ఉపాధి పనుల గురించి సిబ్బందిని ఆరా తీశారు. ఆమె వెంట ఏపీడీ శారదాదేవి, ఏపీఓలు శేఖర్, కిరణ్మయి, ఇతర సిబ్బంది ఉన్నారు.

వరిపంటకోత ప్రయోగాలు



పంటకోత ప్రయోగాల్లో భాగంగా ధాన్యం తూకంను పరిశీలిస్తున్న డీపీఓ బాలాజీ తదితరులు

శృంగవరపుకోట: ప్రధాన మంత్రి ఫసల్, వైఎస్సార్ పంటల బీమా పథకంలో భాగంగా మండలంలో వరి పంటకోత ప్రయోగాలను బుధవారం ప్రారంభించారు. కాపుసోంపురం, పోతనాపల్లి, కృష్ణాపురం గ్రామాల్లో నిర్వహించిన పంటకోత ప్రయోగాలను జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి పి.బాలాజీ పర్య వేక్షించారు. దిగుబడి సాధారణంగానే వచ్చిందని చెప్పారు. కార్యక్రమంలో స్టేట్ ఫోక్ అకాడమీ డైరెక్టర్ వి.రాంబాబు, మండల గణాంకాధికారి ఎస్.ఆర్.కె.రాజు, వ్యవసాయ సహాయకులు సుమ, కోటలక్ష్మి, వీఆర్‌ఏ శివాజీ, స్టేట్‌బ్యాంక్ డివిజన్ కో–ఆర్డినేటర్ రమణ, నైరా వ్యవసాయ కళాశాల విద్యార్థు లు పాల్గొన్నారు.

2వ తేదీలోగా వరికోతలు పూర్తి చేసుకోండి

బొండపల్లి: డిసెంబర్ 2వ తేదీలోగా మండల రైతులు అంతా వరికోతలు పూర్తి చేసుకుని, చేనును దిబ్బలు పెట్టుకోవాలని ఏఓ పి.వి.మల్లికార్జున రా వు బుధవారం ఓ ప్రకటనలో సూచించారు. 2వ తేదీ తర్వాత అల్పపీడనం ఏర్పడి తుపానుగా మారే అవకాశం ఉన్నట్లు వాతావరణశాఖ అధికారు లు సూచిస్తున్న నేపథ్యంలో రైతులు అంతా అప్రమత్తమై వరికోతల పనులను పూర్తి చేసుకోవాలని పేర్కొన్నారు.

రాష్ట్రస్థాయి షూటింగ్‌బాల్ పోటీలకు ఎంపిక

బొండపల్లి: గొట్లాం ఉన్నత పాఠశాల విద్యార్థులు నలుగురు స్కూల్ గేమ్స్‌ఫెడరేషన్ రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికయ్యారని పీడీలు యు.సత్యానంద్, ఎల్.వి.రమణ బుధవారం తెలిపా రు. ఈనెల 22న గుర్ల ప్రభుత్వ జూని యర్ కళాశాలలో జిల్లాస్థాయిలో నిర్వహించిన షూటింగ్ బాల్ పోటీల్లో అండర్–19 బాలుర విభాగంలో టి.అనిల్, కె.వర్మ, కె.రిషేంద్ర, బాలికల విభాగంలో ఎం.భానుశ్రీ ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. విద్యార్థులను హెచ్‌ఎం జి.ఎస్.ఆర్.మూర్తి ఉపాధ్యాయులు అభినందించారు.

టెన్నీకాయిట్ పోటీలకు పెదనడిపల్లి విద్యార్థినులు

చీపురుపల్లిరూరల్: మండలంలోని పెదనడిపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థినులు ఆరుగురు అండర్ –14, 17 విభాగాల్లో రాష్ట్రస్థాయి టెన్నీకాయిట్ పోటీలకు అర్హత సాధించారని హెచ్‌ఎం శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. ఈనెల 23న బొబ్బిలి మండలం పెంట ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో అండర్–14 విభాగంలో ఎస్.జయలక్ష్మి,బి.గీత, ఐ.ఇందు, అండర్–17 విభాగంలో జి.హైమ,జి.ప్రసన్న, జె.అశ్విని ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థినులను హెచ్‌ఎంతో పాటు వ్యాయామ ఉపాధ్యాయుడు ఎం.రామారావు, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.



బొండపల్లి: షూటింగ్‌బాల్ పోటీలకు ఎంపికైన గొట్లాం ఉన్నత పాఠశాల విద్యార్థులతో ఉపాధ్యాయులు



చీపురుపల్లిరూరల్: టెన్నీకాయిట్ పోటీలకు ఎంపికైన పెదనడిపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థినిలతో ఉపాధ్యాయులు

ప్రభుత్వ భవనాల ప్రారంభం రేపు

లక్కవరపుకోట: మండలంలోని కళ్లేపల్లి గ్రామ సచివాలయం పరిధిలో ప్రభుత్వ నూతన భవనాలను ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు శుక్రవారం ప్రారంభించనున్నారని పంచాయతీరాజ్ ఏఈ వీరలక్ష్మి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. సుమారు రూ. 71లక్షలతో గ్రామ సచివాలయం, రైతుభరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ వెల్‌నెస్ కేంద్రాలను నిర్మించినట్లు పేర్కొన్నారు. భవనాల ప్రారంభోత్సవానికి స్థానిక ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది హాజరు కావాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

జామి: మండల కేంద్రం జామిలో గురువారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సర ఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్‌శాఖ ఏఈ దేముడుబాబు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. జామి 11 కేవీ ఫీడర్ విద్యు త్ లైన్ల మరమ్మతుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

అవినీతి రహిత సమాజానికి కృషి చేయాలి



వ్యాసరచన పోటీల్లో ప్రథమస్థానం సాధించిన విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న యూనియన్ బ్యాంక్ మేనేజర్ గౌతమి

లక్కవరపుకోట: అవినీతి రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండలంలోని జమ్మాదేవిపేట యూనియన్ బ్యాంక్ మేనేజర్ గౌతమి పిలుపునిచ్చారు. 'అవినీతి రహిత సమాజం నిర్మాణంలో విద్యార్థి పాత్ర' అనే అంశంపై జమ్మాదేవిపేట జ్యోతీబాపూలే గురు కుల బాలికల పాఠశాలలో విద్యార్థినులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలను యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థినులకు బహుతులు అందజేశారు. ప్రిన్సిపాల్ యు.విజయకుమార్ పాత్రో తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా...

సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి



రికార్డులను పరిశీలిస్తున్న వైస్ ఎంపీపీ తిరుపతిరావు

గుర్ల: ప్రజా సమస్యల పరిష్కారానికి సచివాలయ సిబ్బంది చొరవ చూపాలని వైస్ ఎంపీపీ తోట తిరుపతిరావు సూచించారు. మండలంలోని గుజ్జంగివలస సచివాలయాన్ని బుధవారం ఆయన సందర్శించారు. సచివాలయంలో రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సచివాలయ పరిధిలో అర్హులందరికీ అందేలా చూడాలని, ప్రజలు అందించిన వినతులకు ఎప్పటికప్పుడు పరిష్కారం చూపాలని సూచించారు.

మహిళకు రూ.20వేల జరిమానా

కొత్తవలస: మండలంలోని గొల్లపేట గ్రామానికి చెందిన బొబ్బాది వరలక్ష్మి తనపై ఉన్న బైండోవర్ కేసును ఉల్లంఘించడంతో తహసీల్దార్ శ్రీనివాస మిశ్ర ఆమెకు బుధవారం రూ.20వేల జరిమానా విధించారు.కేసుకు సంబంధించి ఎస్ఈబి ఎస్ఐ పి.నరేంద్రకుమార్ తెలిపిన వివరాలు... గొల్లపేటకు చెందిన బొబ్బాది వర లక్ష్మి 2021 ఆగస్టు19 తేదీన సారా తరలిస్తూ పోలీసులకు పట్టుబడడంతో అప్పట్లో కేసు నమోదు చేసి మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ (తహసీల్దార్) ఎదుట హాజరపరిచారు. భవిష్యత్‌లో సారా అమ్మకాలు చేయవద్దని హెచ్చరించి ఆమెపై బైండోవర్ చేసి విడిచి పెట్టారు. అయితే ఆమె ఈనెల 8వ తేదీన మళ్లీ సారా తరలిస్తూ ఎస్ఈబి పోలీసులకు పట్టుబడింది. పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. బెయిల్‌పై వచ్చిన నిందితురాలిని తహసీల్దార్ శ్రీనివాసమిశ్ర ఎదుట పోలీసులు హాజరు పరచగా, తహసీల్దార్ రూ.20వేల జరిమానా విధించారు. నగదును చలానా రూపంలో ప్రభుత్వ ఖాతాకి జమ చేసినట్లు ఎస్ఈబీ ఎస్ఐ తెలిపారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం రేపు

లక్కవరపుకోట: స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని ఖాసాపేట, ఎల్.కోట తలారి, కొట్యాడ, రెల్లిపేట, ముత్యాలమ్మపాలెం, పోతలవానిపాలెం తది తర గ్రామాలకు శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్‌శాఖ ఈఈ జి.సురేష్‌బాబు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఖాసాపేట రూరల్ ఫీడర్‌లో 11 కేవీ విద్యుత్ లైన్ల మరమ్మతులు, విద్యుత్ తీగలను ఆనుకుని ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు పనులు చేపట్టనున్న నేపథ్యంలో సరఫరా నిలిపివేస్తున్నామని, ప్రజలు సహకరించాలని కోరారు.

నాణ్యమైన బోధన అందించాలి

వేపాడ: ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని ఎంఈఓ జగదీష్ సూచించారు. బొద్దాం స్కూల్ కాంప్లెక్స్ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ విద్యార్థికి తెలుగు,ఇంగ్లిష్ చదవడం,రాయడం రావాలని అన్నారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో పాఠాలు బోధించాలని, చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు.

అన్ని వర్గాల ప్రజల సంతోషమే లక్ష్యం

- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే కడుబండి



మహిళకు పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

శృంగవరపుకోట: రాష్ట్రంలో పేద బడుగు, బలహీన వర్గాల సంతోషం, వారి ఆర్థికాభివృద్ధే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు చెప్పారు. బుధవారం రాత్రి ముషిడిపల్లి పంచాయతీ పరిధి చీడిపా లెం గ్రామంలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటిం టికీ వెళ్లి నాలుగున్నరేళ్ల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాల ద్వారా ప్రతీ కుటుంబా నికి కలిగిన లబ్ధిని వివరించారు. ప్రజల యోగక్షేమాలు, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లులు,చిన్నారులు, గర్భిణులకు ఇచ్చే పౌష్టికాహారం నుంచి అమ్మఒడి, చేయూత, గోరుముద్ద, విద్యాదీవెన, వస తి దీవెన, విదేశీ విద్యాకానుక, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతు భరోసా, ఆరోగ్యశ్రీ, పెన్షన్, కుల వృత్తుల వారికి ఆర్థికసాయం, ఇళ్లు, ఇళ్ల స్థలాల మంజూరు ఇలా అన్ని వర్గాల వారి సంక్షేమం కోసం దళారీలు లేకుండా, పారదర్శకంగా సాగుతున్న పాలన నిరా ఘాటంగా సాగేందుకు ప్రజల ఆశీస్సులు కావాలన్నారు. లక్షల కోట్ల రూపాయాల ప్రజాధనాన్ని లూటీ చేసిన పెత్తందారులైన ప్రతిపక్ష పార్టీల నా యకులు సిగ్గులేకుండా ఊళ్లలోకి వస్తున్నారని, వారిని నమ్మి మోస పోవద్దని సూచించారు. వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మోపాడ కుమార్, నాయకులు వాకాడ రాంబాబు, సాంబరాజు, కె.వెంకటరావు, ఎం.సోంబాబు, ఆవాల కృష్ణ, రాపర్తి రామ చంద్రరావు, పి.జగదీష్, జేసీఎస్ ఇన్‌చార్జ్ వి.సతీష్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల కార్తీక వనసమారాధన



విశ్రాంత ఉద్యోగులను సత్కరిస్తున్న జిల్లా అధ్యక్షుడు అప్పారావు తదితరులు

చీపురుపల్లి: పట్టణంలోని శివరాం రోడ్‌లో గల ఆర్ఈసీఎస్ ప్రధాన కార్యాలయం ఎదురుగా ఉన్న తోటలో చీపురుపల్లి, మెరకముడిదాం మండలాలకు చెందిన ఏపీ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం కార్తీక వనసమారాధన నిర్వహించారు. కార్యక్రమానికి అతిథిగా హాజరైన ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులకు ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. గతంలో విశ్రాంత ఉద్యోగుల సంఘ భవన నిర్మాణానికి స్థలం కేటాయించామని గుర్తు చేశారు. విశ్రాంత ఉద్యోగులకు ఎప్పుడు, ఎలాంటి సహాయ, సహకారం అందజేయానికైనా సిద్ధంగా ఉంటామని స్పష్టం చేశారు. ఆసంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దింటి అప్పారావు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులు ఐక్యంగా ఉండాలని సూచించారు. అనంతరం 73 ఏళ్లు నిండిన 13 మంది విశ్రాంత ఉద్యోగులను సత్కరించారు. ఖజానా శాఖ అధికారి నూకరాజు, చీపురుపల్లి, మెరకముడిదాం మండలాల విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పొట్నూరు సత్యం, ప్రధాన కార్యదర్శి అంపోలు సత్యనారాయణ, గౌరవ అధ్యక్షుడు సుబుద్ధి లక్ష్మణరావు, కోశాధికారి కెల్ల జగన్నాథరావు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా అందజేత



నగదును ఖాతాలో జమచేసేందుకు మృతుడి కుమారుడి బయోమెట్రిక్ నమోదు చేస్తున్న సచివాలయ ఉద్యోగి, వైఎస్సార్‌సీపీ నాయకులు

చీపురుపల్లిరూరల్(గరివిడి): పాతగరివిడి ప్రాంతానికి చెందిన సారిపల్లి తాత ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించాడు. ఆయన కుటుంబానికి వైఎస్సార్‌బీమా పథకంలో భాగంగా ప్రభుత్వం రూ.5 లక్షల పరిహారం మంజూరు చేసింది. సంబంధిత నగదును నామినీ ఖాతాలో జమచేసేందుకు స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకుల ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది మృతుడు కుమారుడు నూకరాజు బయోమెట్రిక్‌ను బుధవారం నమోదు అందజేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైఎస్సార్ బీమా పథకం పేద కుటుంబాల భద్రతకు భరోసా కల్పిస్తోందన్నారు. నాయకులు వలిరెడ్డి లక్ష్మణ, పి.కుమార్, బమ్మిడి కార్తీక్, నీలాద్రి సూర్యనారాయణ, బాగు రమేష్, కింతాడ కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు



తీవ్రగాయాలపాలైన శ్యామ్యూల్

దత్తిరాజేరు: మండలంలోని జాతీయ రహదారిపై షికారుగంజి కూడలి వద్ద బుధవారం మక్కువ నుంచి తగరపువలస వైపు వస్తున్న బైక్‌ను బొలేరో వాహనం ఢీకొనడంతో ముగ్గురు గాయాలపాలయ్యారు. ఎస్. భూర్జవలస ఎస్ఐ లక్ష్మీప్రసన్నకుమార్ తెలిపిన వివరాలు.. తగరపువలసకు చెందిన శ్యామ్యూల్, పద్మా వతి, మహాలక్ష్మి బైక్‌పై మక్కువ వెళ్లి తగరపు వలసకు తిరిగివెళుతుండగా షికారుగంజి కూడలి వద్ద వెనుక నుంచి బొలేరో వాహనం ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్న ముగ్గురికీ గాయాలయ్యాయి. స్థానికులు 108కు సమాచారం ఇవ్వడంతో క్షతగాత్రులను 108 సిబ్బంది గజపతినగరం సామాజిక ఆస్పత్రికి తరలించారు. శ్యామ్యూల్ తలకు తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన వైద్యం నిమిత్తం విజయనగరం సర్వజన ఆస్పత్రికి తరలించారు. గాయాలపాలైన మహాలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

నిరాశ్రయులకు దుప్పట్ల పంపిణీ



చీపురుపల్లి: నిరాశ్రయులకు దుప్పట్లు కప్పుతున్న ఆశయ రమణ



దత్తిరాజేరు: వృద్ధులకు దుప్పట్లు అందజేస్తున్న జెడ్పీటీసీ రాజేశ్వరి

చీపురుపల్లి: పట్టణంలోని ప్రధాన కూడళ్లు, రహదారులపై ఉన్న నిరాశ్రయులకు ఆశయ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు రెడ్డి రమణ మంగళవారం రాత్రి దుప్పట్లు అందజేశారు. ఆర్టీసీ కాంప్లె క్స్, రైల్వేస్టేషన్, ఆలయాలు, ప్రధాన కూడళ్ల వద్ద చలిలో ఉన్న 30 మందికి ఆసంస్థ ఆధ్వర్యంలో దుప్పట్లు పం పిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏటా దాతల సహకారంతో నిరాశ్రయులకు శీతాకాలంలో దుప్పట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

వృద్ధులకు...

దత్తిరాజేరు: పెదమానాపురం గ్రామానికి చెందిన దివంగత ఏఎంసీ చైర్మన్ రౌతు జయప్రసాద్ నాయుడు వర్ధంతి సందర్భంగా ఆయన భార్య జెడ్పీటీసీ రాజేశ్వరి వృద్ధులకు బుధవారం దుప్పట్లు పంపిణీ చేశారు. గజపతినగరం మండలం భూదేవిపేటలో దయామయి వెంకటమ్మ చారిబుల్ ట్రస్ట్ ఆశ్రమంలో ఉన్న 25 మందికి దుప్పట్లతో పాటు మధ్యాహ్న భోజనం, పండ్లు అంద జేశారు.

నేడు వెదురువాడలో 'వై ఏపీ నీడ్స్ జగన్'

బొండపల్లి: మండలంలోని వెదురువాడ గ్రామంలో 'ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమాన్ని గురువారం సాయంత్రం నిర్వహించనున్నట్లు ఎంపీపీ చల్లా చలంనాయుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బొద్దల చిన్నంనాయుడు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి అన్ని గ్రామాల సర్పంచ్‌లు,ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ నాయకులు హాజరు కావాలని కోరారు.

తాగునీటి పథకాల క్లీనింగ్

గజపతినగరం: స్థానిక పంచాయతీ పరిధి గజపతినగరం, ఎం.వెంకటాపురం, ఎన్.జి.ఆర్.పురం గ్రామాల్లోని రక్షితమంచినీటి పథకాల ట్యాంకులను పంచాయతీ కార్యదర్శి రమణ ఆధ్వర్యంలో బుధవారం శుభ్రం చేశారు. పారిశుద్ధ్య సిబ్బంది ట్యాంక్‌ల్లో నీటిని పూర్తిగా తొలగించి శుభ్రం చేశాక, బ్లీచింగ్ పౌడర్ చల్లారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
విజయనగరం
9951602843
Office mail : vzmadvt@gmail.com